— తెలుగు డిజిటల్ పత్రిక —

# వేద

(టీ మీడియా అనుబంధం)

అక్షరం ఆయుధం, వార్తే మార్గం

2026
శుక్రవారం
సెప్టెంబర్
4
SEPTEMBER 4, 2026

నిజం నిష్పక్షపాతం | సమాజం కోసం | 24/7 వార్తలు | డిజిటల్ యుగం | సత్యం మా లక్ష్యం


## రూ.1.12 లక్షల జీతంతో..

# SSC జూనియర్ ఇంజినీర్ ఉద్యోగాలకు నోటిఫికేషన్!

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (SSC) భారీ శుభవార్త అందించింది. కేంద్ర ప్రభుత్వం ఆదీనంలోని వివిధ మంత్రిత్వ శాఖలు, డిపార్ట్‌మెంట్‌లు, ఇండియా మెటీరియోలాజికల్ డిపార్ట్‌మెంట్ (IMD)లో ఖాళీగా ఉన్న జూనియర్ ఇంజినీర్ (JE) పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతూ నోటిఫికేషన్ విదుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 1,748 పోస్టులను భర్తీ చేయనుంది. సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్, టెలికాం తదితర ఇంజినీరింగ్ విభాగాల్లో జూనియర్ ఇంజినీర్ పోస్టులు ఉన్నాయ.



- **అర్హత:**
  సంబంధిత విభాగంలో డిప్లొమా, బీటెక్, బీటెక్‌ఓ టీటెక్ ఉత్తీర్ణత. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, టెలికాం, కంప్యూటర్ సైన్స్, ఐటీ, ఇన్‌స్ట్రుమెంటేషన్ తదితర విభాగాల్లో డిగ్రీ కలిగిన అభ్యర్థులు పోస్టులను బట్టి దరఖాస్తు చేసుకోవచ్చు. కొన్ని పోస్టులకు సంబంధిత పని అనుభవం అవసరం.
- **వయో పరిమితి:**
  ఆగస్టు 1, 2026 నాటికి 30 నుంచి 32 సంవత్సరాల మధ్య. ఎస్సీ, ఎస్టీకి 5 సంవత్సరాలు, ఓబీసీకి 3 సంవత్సరాలు, పీడబ్ల్యూబీడీకి 10 నుంచి 15 సంవత్సరాల వరకు సడలింపు.
- **దరఖాస్తు విధానం:**
  ఆన్ లైన్ విధానంలో సెప్టెంబర్ 22, 2026 వరకు దరఖాస్తు.
- **అభ్యర్థుల ఫీజు:** జనరల్: రూ.100/-
  మహిళలు, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ: ఫీజు మినహాయింపు
- **ఎంపిక:** కంప్యూటర్ ఆధారిత పరీక్షలు (CBT), డాక్యుమెంట్ వెరిఫికేషన్ ద్వారా తుది ఎంపిక.
- **జీతం:** నెలకు రూ.35,400 నుంచి రూ.1,12,400 వరకు.

### ముఖ్యమైన తేదీలు

**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:**
సెప్టెంబర్ 22, 2026
రాత్రి 11 గంటల వరకు

**ఫీజు చెల్లింపుకు చివరి తేదీ:**
సెప్టెంబర్ 23, 2026
రాత్రి 11 గంటల వరకు

**దరఖాస్తు సవరణ గడువు:**
సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు

**పేపర్ 1 పరీక్ష:**
అక్టోబర్/నవంబర్ లో 2026

**పేపర్ 2 పరీక్ష:**
డిసెంబరులో 2026

### రాత పరీక్ష విధానం

**పేపర్ 1 (200 మార్కులు)**
మొత్తం 200 ఆబ్జెక్టివ్‌లో ప్రశ్నలు | సమయం: 2 గంటలు

- జనరల్ ఇంటెలిజెన్స్ & రీజనింగ్ – 50 మార్కులు
- జనరల్ అవేర్‌నెస్ – 50 మార్కులు
- ఎంచుకున్న ఇంజినీరింగ్ సబ్జెక్టు – 100 మార్కులు

నెగెటివ్ మార్కింగ్: ప్రతి తప్పు సమాధానానికి
- 0.25 మార్కు కోత.

## 'GATE 2027 రిజిస్ట్రేషన్ లింక్ ఓపెన్'

### – డిజిలాకర్ ఖాతా లింక్ చేయడం తప్పనిసరి!




ఐఐటీలు, దేశంలోని మేటి విద్యా సంస్థల్లో ఉన్నత విద్యతో పాటు పీఎస్‌యూలో అత్యున్నత కొలువులకు 'గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్' (గేట్) బాటలు వేస్తుంది. ఐఐటీ మద్రాస్ గేట్ - 2027 నిర్వహించనుంది.

- దరఖాస్తు చివరి తేదీ: సెప్టెంబర్ 27, 2026 (లేట్ ఫీజుతో అక్టోబర్ 5 వరకు)
- పరీక్ష తేదీలు: ఫిబ్రవరి 2027 | ఫలితాలు: మార్చి 2027

**గేట్ రాయడం వల్ల ప్రయోజనాలు:**

- ఐఐటీలతో పాటు మేటి సంస్థల్లో ఎం౹టెక్, పీహెచ్‌డీ ప్రవేశాలు
- పీఎస్‌యూ సంస్థల్లో ఉన్నత ఉద్యోగాలు

**స్టైపెండ్ వివరాలు:**

- ఎంటెక్‌లో ప్రవేశం పొందితే నెలకు ₹12,000 స్టైపెండ్
- పీహెచ్‌డీలో: 1-2 సంవత్సరాలు రూ.37,000 | ఆ తర్వాత ₹42,000

**ప్యాకేజీ:**

మహారత్న, నవరత్న, మినిరత్న సంస్థల్లో
సుమారు ₹6 లక్షల నుంచి ₹22 లక్షల వార్షిక వేతనం.
ఓఎన్‌జీసీ, ఐఓసీఎల్, ఎన్‌టీపీసీ, గెయిల్, బార్క్, హెచ్‌పీసీఎల్ వంటి 70కి పైగా సంస్థల్లో అవకాశం.

## గ్రామీణ బ్యాంకుల్లో 13,706 ఉద్యోగాలు – ఏపీ, తెలంగాణలోనూ భారీగా ఖాళీలు!




## విద్యార్థుల మార్కులు, హాజరు వివరాలన్నీ ఒకే చోట



ప్రభుత్వ, ప్రైవేటు బడుల్లో 1-10వ తరగతి చదువుతున్న విద్యార్థుల వివరాలు ఆన్‌లైన్‌లో ఉండేందుకు వీలుగా హైదరాబాద్ జిల్లా యంత్రాంగం కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. ప్రతి విద్యార్థి ఆధార్, అపార్ కార్డుల వివరాలను పాఠశాల రికార్డుల్లో ఉండేలా నమోదు చేస్తోంది. ఆధార్ ద్వారా గుర్తింపు, అపార్ కార్డుతో విద్యార్థి వ్యక్తిగత వివరాలు, మార్కులు, ప్రతిభా పురస్కారాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా శాఖ అధికారులు ఒక్క క్లిక్‌తో తెలుసుకోవచ్చు.

**ముచ్చటగా మూడు పద్ధతుల్లో:**

1. అటెండెన్స్ రిజిస్టర్‌లో వివరాలు కంప్యూటరీకరించడం.
2. యూడైస్‌లో విద్యార్థి, తల్లిదండ్రుల వివరాలు.
3. ఆధార్, అపార్ కార్డుల వివరాలు తప్పనిసరి.

**అపార్ కార్డు**
(APAAR ID)
ఒకటో తరగతి నుంచి డిగ్రీ, పీజీ వరకు చదువుతోన్ని వివరాలు ఒక్క నంబర్‌తో ఆన్‌లైన్‌లో అందుబాటులో.

**ఆధార్ లింక్**
బయోమెట్రిక్స్ నవీకరణతో ఇది మార్పులు, చేర్పులు సులభంగా చేయవచ్చు.

**ఇంటింటికీ వెళ్లి నమోదు:**
బడి ఈడు పిల్లలు పాఠశాల్లో ఉండాలనే లక్ష్యంతో విద్యాశాఖ అధికారులు ఇళ్లకు వెళ్లి, పిల్లలను సమీపంలోని పాఠశాలల్లో చేర్పించాలి.

- హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దా. ప్రియాంక ఆదేశాలు.

**హైదరాబాద్‌లో** 1-10 తరగతుల వరకు
**మొత్తం విద్యార్థులు:** 10.29 లక్షలు

- ఆధార్ వివరాలు నమోదు చేసిన వారు: 9.36 లక్షలు
- అపార్ కార్డు వివరాలు నమోదు చేసిన వారు: 59%